ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.03.2025 సమయం: 1230 గంటలు

ముఖ్యాంశాలు

1. కర్ణాటకలో కాంట్రాక్టులలో మైనారిటీలకు రిజర్వేషన్ పై బీజేపీ సభ్యుల గందరగోళం మధ్య పార్లమెంట్ ఉభయ సభలు ఈ ఉదయం వాయిదా పడ్డాయి.
2. క్షయ నిర్మూలన కోసం గట్టి కృషి చేస్తామని అందరూ నిశ్చయించుకోవాలని కేంద్ర ఆరోగ్య మంత్రి jp నడ్డా ఈరోజు ప్రపంచ క్షయ నిర్మూలన దినం సందర్భంగా పిలుపునిచ్చారు.
3. జమ్మూ కశ్మీర్లోని పూంచ్ జిల్లాలో భారీ ఉగ్రవాద స్థావరాన్ని భద్రతా దళాలు కనుగొన్నాయి.
4. ఐపీఎల్ టీ20లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి క్రికెట్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడనుంది.

--------------------

**PARL- ADJOURN:** కర్ణాటకలో పబ్లిక్ కాంట్రాక్టులలో మైనారిటీలకు రిజర్వేషన్ పై bjp సభ్యుల గందరగోళం మధ్య పార్లమెంట్ ఉభయ సభలు ఈ ఉదయం వాయిదా పడ్డాయి. శాశ్వతంగా మైనారిటీలకు ఈ కోటా ఇచ్చేందుకు రాజ్యాంగంలో మార్పులు చేస్తామని ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యాఖ్యలు చేసినట్లుగా వచ్చిన కథనాలపై కూడా సభలో గందరగోళం చెలరేగింది రాజ్యసభను మధ్యాహ్నం రెండు గంటల వరకు లోక్సభను 12 గంటల వరకు వాయిదా వేశారు. ఈ ఉదయం రాజ్యసభ సమావేశం కాగానే అధికారపక్ష సభ్యులు ఈ అంశంపై నిరసన ప్రకటించారు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ రాజ్యాంగంలో మార్పుల గురించి శివకుమార్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. డాక్టర్

అంబేద్కర్  రచించిన రాజ్యాంగం ప్రతిష్టను కాంగ్రెస్ దెబ్బతీస్తోందని ఒకే మైనారిటీ వర్గానికి రిజర్వేషన్ తీసుకురావడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని ఉల్లంఘిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉపముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

--------------- **బైట్ కిరణ్ రిజిజు** -------------

సభా నాయకుడు జేపీ నడ్డా మాట్లాడుతూ పబ్లిక్ కాంట్రాక్టర్లు ఒక మైనారిటీ వర్గానికి రిజర్వేషన్ ఇవ్వడానికి ద్వారా కర్ణాటక ప్రభుత్వం రాజ్యాంగాన్ని దెబ్బతీసింది అని ఆరోపించారు దేశంలో మత ప్రాతిపదకన రిజర్వేషన్లను డాక్టర్ అంబేద్కర్ వ్యతిరేకించారని ఆయన అన్నారు. ఈ ఆరోపణలకు స్పందిస్తూ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే  అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఎవరు మార్చలేరని రిజర్వేషన్లను ఎవరు ముగించలేరని అన్నారు బిజెపియే రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందని ఆయన అన్నారు. ఇరుపక్షాల మధ్య గందరగోళం కొనసాగడంతో సభాధ్యక్షుడు రెండు గంటల వరకు సభను వాయిదా వేశారు. లోక్సభ ఈ ఉదయం సమావేశం కాగానే అధికార పక్ష సభ్యులు ఇదే అంశంపై గందరగోళం సృష్టించారు. సమాజ్వాది పార్టీ సభ్యులు ఉత్తర్ ప్రదేశ్ లో మహిళలపై నేరాల గురించి నిరసన వ్యక్తం చేస్తూ ప్లే కార్డులతో సభలోకి ప్రవేశించారు. సభలో ప్లే కార్లు ప్రదర్శించడం నిబంధనలకు వ్యతిరేకమని ఇది లోక్సభ పరువును పద్ధతిని దెబ్బతీస్తోందని స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేసి వారిపై చర్య తీసుకుంటారని హెచ్చరించారు. అయితే నిరసన కొనసాగించారు కర్ణాటకలో మైనారిటీ వర్గం వారికి రిజర్వేషన్ అంశంపై బీజేపీ సభ్యులు కూడా నినాదాలు చేశారు. ప్రశ్నోత్తరాలు చేపట్టేందుకు అనుమతించాలని స్పీకర్ పదేపదే కోరినప్పటికీ వారు వినకపోవడంతో సభను మధ్యాహ్నం వరకు వాయిదా వేశారు.

**NSD**

----------------------------

**RS-MEETING:** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంటి నుంచి నగదు స్వాధీనం చేసుకున్న అంశం పైన రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కడ ఈరోజు సభా నాయకుడు jp నడ్డా  ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గేని ప్రత్యేక సమావేశం కోసం పిలిచారు. కాంగ్రెస్ నాయకుడు

జయరాం రమేష్ రాజ్యసభలో గతవారం ఈ సంఘటనను ప్రస్తావించారు సభాధ్యక్షుడు ఈ సంఘటనను గుర్తించి ఈరోజు ఈ సమావేశం ఏర్పాటు చేశారు.

**NSD**

----------------------------

**NADDA - TB DAY:** దేశంలో క్షయ నిర్మూలనకు కృషి చేస్తామని అందరూ తమ నిశ్చయాన్ని పునః ప్రకటించాలని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా పిలుపునిచ్చారు ఈరోజు క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా బలహీన వర్గాల కి చెందిన జనాభా ఆరోగ్య పరిస్థితులు మెరుగుపరచేందుకు కృషి చేయాలని కూడా ఆయన చెప్పారు. క్షయ నిర్మూలనకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ ఆయన క్షయ రోగులకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని నెలకు 500 రూపాయల నుంచి 1000 రూపాయలకు పెంచామని జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమం ఇండియా వందరోజుల నిర్మూలన ప్రచార కార్యక్రమం నీక్షయ పోషణ్ యోజన కింద ఈ సహాయాన్ని అందించామని ఆయన చెప్పారు క్షయ రోగులకు సమగ్రమైన సహాయం అందించినందుకు ఆరోగ్య సంరక్షణ రంగంలో సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పౌరులు అందరూ కృత నిశ్చయంతో ఉంటే టీబీ ముక్త భారత్ ని సాధించవచ్చునని అందరికీ మెరుగైన ఆరోగ్యం సాధ్యపడుతుందని చెప్పారు.

**NSD**

----------------------------

**PREZ - ODISHA VISIT:** ఒడిస్సాలో పర్యటిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఈరోజు నయాగడ్ జిల్లాలోని కంటిలో శ్రీ నీల మాధవ ఆలయాన్ని సందర్శిస్తారు. మహానది తీరంలో మహావిష్ణు కి సంబంధించిన అతి ప్రాచీనమైన శ్రీ నీల మాధవ ఆలయాన్ని ఈ మధ్యాహ్నం రాష్ట్రపతి సందర్శించి దర్శనం చేసుకుంటారు మధ్యాహ్నం ఒంటి గంటన్నరకు భువనేశ్వర్ లోని బిజు పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని రాష్ట్రపతి ప్రత్యేక వైమానిక దళ హెలికాప్టర్లో ఆలయ సమీపనికి చేరుకుంటారు దర్శనం అనంతరం రాష్ట్రపతి భారతీయ విశ్వ

వశు శబర సమాజ్ ఫౌండేషన్ కి వెళ్లి అక్కడ వ్యవస్థాపక దినోత్సవం లో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఈ సాయంత్రం భువనేశ్వర్ తిరిగి వచ్చి రాజ్ భవన్ లో రాత్రి బస చేసి రేపు ఉదయం ఆమె డిల్లీ తిరిగి వస్తారు.

**NSD**

---------------------------

**CBI- SUSHANT SINGH DEATH CASE:** హిందీ సినీ నటుడు సుశాంత్ సింగ్ రాజ్ పుట్ మరణానికి సంబంధించిన కేసును సిబిఐ ముసివేసింది . నాలుగేళ్ల క్రితం ముంబైలోని తన నివాసంలో సుశాంత్ రాజ్పుట్ మృతదేహాన్ని అనుమానాస్పదమైన పరిస్థితుల్లో కనుగొన్నారు ఆయన కుటుంబం అనుమానించినట్లుగా ఈ మరణం విషయంలో ఎటువంటి కుట్ర లేదని సిబిఐ భావించింది 34 సంవత్సరాల ఈ నటుడి మరణం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. విస్తృతంగా దర్యాప్తు జరిపిన అనంతరం ఈ కేసులో ఎటువంటి కుట్ర లేదని దర్యాప్తు సంస్థ భావించిందని సిబిఐ సీనియర్ దర్యాప్తు అధికారి తెలియజేశారు అందువల్ల ముంబైలోని ప్రత్యేక కోర్టులో ఇందుకు సంబంధించిన రెండు కేసుల్లో క్లోజర్ రిపోర్ట్ దాఖలు చేస్తామని ఆయన చెప్పారు ఏప్రిల్ 8వ తేదీన తదుపరి ఉత్తర్వుల కోసం కోర్టు సమావేశం అవుతుంది.

**NSD**

---------------------------

**Delhi Assembly:** ఢిల్లీ శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ప్రారంభమవుతున్నాయి ఈనెల 28వ తేదీ వరకు ఐదు రోజులపాటు జరిగే ఈ సమావేశాల్లో సభ నాలుగు సార్లు సమావేశం అవుతుంది అయితే అవసరమైతే సభను పొడిగిస్తారు ఈ సమావేశం అత్యంత ముఖ్యమని ఢిల్లీ శాసనసభ స్పీకర్ విజయేందర్ గుప్తా తెలియజేస్తూ రానున్న ఆర్థిక సంవత్సరానికి జాతీయ రాజధానికి ఆర్థిక విధానాలు అభివృద్ధి ప్రణాళిక గురించి చర్చించేందుకు సమావేశాలు దృష్టిసారిస్తాయని చెప్పారు.

**NSD**

---------------------------

**Jammu and Kashmir:** జమ్మూ కాశ్మీర్లోని పూజ జిల్లాలో భద్రతా దళాలు సుదూర అటవీ ప్రాంతంలో భారీ ఉగ్రవాద స్థావరాన్ని కనుగొన్నాయి పెద్ద మొత్తంలో ఆయుధాలు పేలుడు పదార్థాలను నిన్న స్వాధీనం చేసుకున్నాయి రాష్ట్రీయ రైఫిల్స్ దళం స్థానిక పోలీసులకు చెందిన ప్రత్యేక ఆపరేషన్ గ్రూప్ సిబ్బంది సంగ్లా టాప్ శిఖరం వద్ద నిన్న అటవీ ప్రాంతంలో ఈ స్థాపరాన్ని కనుగొన్నారు. ఐడీలు డిటోనేటర్లు గ్రెనేడ్లు, టైమర్ డివైస్లు మొదలైన వాటిని కనుగొని అనంతరం బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ నిపుణుల పర్యవేక్షణలో వాటిని ధ్వంసం చేశారు ఇంతవరకు ఎవరినీ అరెస్ట్ చేసినట్లు తెలియ రాలేదు.

**NSD**

---------------------------

**NASHIK-MAHAKUMBH:** 2027లో నాసిక్ లో కుంభమేళ నిర్వహణ కోసం కుంభమేళా ప్రాధికార సంస్థను ఏర్పాటు చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది ఉత్తరప్రదేశ్లో మహాకుంభమేళా సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రాధికార సంస్థ మాదిరిగా ఒక సంస్థను ఏర్పాటు చేయాలని నిన్న నాసిక్ లో జరిగిన సమావేశంలో నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తెలియజేశారు త్వరలో ఇందుకు సంబంధించి ఒక చట్టం తీసుకువస్తారు ముఖ్యంగా రద్దీ నిర్వహణతో సహా కుంభమేళా సంబంధిత ప్రాజెక్టుల నిర్వహణకు చట్టబద్ధత కల్పించేందుకు ఈ ప్రాధికార సంస్థ ఏర్పాటు చేస్తారు.

**NSD**

---------------------------

**IMD-WEATHER:** కోస్తా ఆంధ్ర ప్రదేశ్ యానం తెలంగాణ దక్షిణ కర్ణాటకలో ఈరోజు అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయి ఉరుములతో కూడిన జల్లులు పడతాయని గంటకి 40 కిలోమీటర్ల వరకు ఈదురుగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలియజేస్తుంది. రానున్న మూడు నాలుగు రోజుల్లో జమ్మూ కాశ్మీర్ లదాక్ హిమాచల్ ప్రదేశ్ లో కూడా వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ తెలియజేసింది .

**NSD**

---------------------------

**IPL CRICKET:** ఐపీఎల్ టీ20లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి క్రికెట్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఢిల్లీ కాపితల్స్ విశాఖపట్నంలో ఈ వారంలో రెండు మ్యాచ్ లు ఆడనున్నారు. అంతకు ముందు చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నిన్న రాత్రి చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ముంబై ఇండియన్స్ ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. కాగా, నిన్న హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన మరో మ్యాచ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు, రాజస్థాన్ రాయల్స్ ను 44 పరుగుల తేడాతో ఓడించింది.

**NSD**

---------------------------

**TRIPTI:: KAMINI DPP 24.03.2025**
**PARL- ADJOURN**

Both the Houses of Parliament today witnessed ruckus by BJP MPs over the issue of reservation to a particular minority group in public contracts in Karnataka and over reported remarks on change of constitution for this quota by State Deputy Chief Minister DK Shivakumar. The Rajya Sabha has been adjourned till 2 PM while the Lok Sabha till Noon over the issue.

In the morning, when the Upper House assembled for the day, treasury bench members started protesting over the issue. Parliamentary Affairs Minister Kiren Rijiju racked up Mr. Shivakumar's reported remarks on constitutional change. He alleged that the Congress has lowered the prestige of Babasaheb Ambedkar's Constitution by bringing reservation to a particular minority group. He demanded the resignation of the Deputy Chief Minister.

Leader of the House JP Nadda also accused Congress of undermining the Constitution through this move. He said, Dr. BR Ambedkar was against the religion based reservation in the country.

Reacting to it, Leader of Opposition Mallikarjun Kharge said, nobody can change the Constitution drafted by Dr. BR Ambedkar and no one can end the reservation. He accused BJP of undermining the constitution. As uproar prevailed, Chairman Jagdeep Dhankhar adjourned the House till 2 PM.

In the Lok Sabha, when the House met for the day, treasury bench members created a noisy scene over the same issue. Samajwadi Party MPs entered the House with placards protesting the incidents of crime against women in Uttar Pradesh. Speaker Om

Birla objected to the displaying of placards in the House and termed it against the rule and decorum of the Lower House. He also warned them of action. But Samajwadi Party members continued with their protest. BJP Members were also on their feet over the issue of reservation to a particular minority group in Karnataka. The Speaker urged the agitating members to allow the House to take up the Question Hour but they did not pay heed leading to adjournment of the Lok Sabha till 12 Noon.

**<><><>Diwaker/Bhupendra/1154**

**TRIPTI:: KAMINI DP-I 24.03.2025**

**CBI- SUSHANT SINGH DEATH CASE**

The Central Bureau of Investigation, CBI has closed the Sushant Singh Rajput's death case, more than four years after the actor was found hanging in his apartment in Mumbai under mysterious circumstances. The CBI has ruled out any foul play in his death, as suspected by the family. The death of a 34 year old actor was shrouded in conspiracy theories including him being a victim of an alleged culture of nepotism in Bollywood. The senior investigation officer said, after an extensive investigation of the case the agency has not found any foul play. He said, therefore, a closure report was filed in two related cases before a special court in Mumbai.

The report effectively gives a clean chit to actress Rhea Chakraborty and her family members, who were accused by Rajput’s family of driving their son to suicide and embezzling his funds.

The court has fixed April 8 for hearing the matter and further orders.

**<><><> BHAVANA GOKHALE, MUMBAI,**

**MAIL/1135**

**TRIPTI:: KAMINI DP-I 24.03.2025**

**NASHIK-MAHAKUMBH**

Maharashtra government will bring a law to set up a Kumbh Mela Authority on the lines of Uttar Pradesh as part of its grand preparations for Kumbh Mela 2027. Chief Minister Devendra Fadnavis informed this in a meeting in Nashik yesterday. He said, in this regard a law will soon be introduced. This will provide a legal framework for Kumbh Mela-related projects and facilitate effective crowd management.

Mr Fadnavis said, elaborate plans for the development of the Trimbakeshwar temple complex will also be undertaken. He stressed on fast-tracking the first phase of the planned development work for Trimbakeshwar, in connection with the Simhastha Kumbh Mela.

Various Ministers MLAs, Administrative heads CEO of Zilla Parishad among others were present in the meeting.

**<><><>**

**BHAVANA GOKHALE, MUMBAI,**

**MAIL/1115**

**TRIPTI:: KAMINI DPP 24.03.2025**

**RS-MEETING**

Rajya Sabha Chairman Jagdeep Dhankhar has called a meeting with Leader of the House JP Nadda and Leader of Opposition Mallikarjun Kharge today on the issue of recovery of cash from the residence of Delhi High Court Justice. The issue related to cash recovery was raised by Congress leader Jairam Ramesh in the Rajya Sabha last week. Chairman Jagdeep Dhankhar had taken the cognisance of the matter.

**<><><>Bhupendra/Diwaker/1019**

## PREZ - ODISHA VISIT:

President Droupadi Murmu will visit Chhattisgarh and Odisha today. During her visit, President Murmu will attend the silver jubilee celebrations of Chhattisgarh Legislative Assembly at Raipur.

The President will visit the famous Sri Nilamadhaba Temple at Kantilo of Nayagarh district in Odisha and have a darshan of the deity. Sri Nilamadhaba Temple is a very old and famous temple of Lord Vishnu near the bank of Mahanadi. After the darshan, President Murmu will leave for Bharatiya Biswabasu Shabar Samaj Foundation at Kaliapalli in Nayagarh district where she is scheduled to grace the foundation day ceremony as the Chief Guest.

**Delhi Assembly:**

The budget session of the Delhi Assembly will begin today. The five-day session will run till the 28th of this month and a total of four meetings will be held during the period. However, the session can also be extended if necessary. Highlighting the importance of this session, Delhi Assembly Speaker Vijender Gupta emphasised that it will be very important for determining the financial policies and the development roadmap of the National Capital for the upcoming financial year 2025 - 26.

**Jammu and Kashmir:**

In Jammu and Kashmir, security forces busted a major terrorist hideout in a remote forest area in Poonch district, leading to the recovery of a huge cache of arms and explosives yesterday. The hideout was unearthed during a joint operation by Rashtriya Rifles and Special Operations Group of local police in Sarabara near Sangla top during the day-long operation. The IEDs, grenades, detonators, timer device , cortex and safety fuze were later destroyed on the spot by the experts of the Bomb Disposal Squad. However, no one was arrested during the operation.